క్లుప్తంగా

కరాటేలో విద్యార్థిని ప్రతిభ



నెక్కొండ : కరాటే కుంగ్ ఫూ చాంపియన్‌షిప్‌లో విద్యోదయ గురుకుల విద్యాలయ విద్యార్థి చెన్నబోయిన అక్షత ప్రతిభ కనబర్చినట్లు కరస్పాండెంట్ చల్లా నాగార్జున్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఆ స్కూల్‌లో అక్షతను మంగళవారం ఆయన అభినందించి మాట్లాడారు. వరంగల్‌లోని రాజశ్రీ గార్డెన్స్‌లో ఇటీవల నిర్వహించిన 8వ జాతీయ స్థాయి కరాటే కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్ పోటీల్లో స్పారింగ్ విభాగంలో అక్షత గ్రాండ్ చాంపియన్‌గా నిలిచి ప్రథమ బహుమతి గెలుచుకున్నారని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ఆత్మరక్షణకు ఉపకరించే కరాటేలో శిక్షణ అవసరమని చెప్పారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ గడ్డల రాజు, స్కూల్ డైరెక్టర్ చల్లా పారిజాతం, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ షరీఫ్, పీఈటీ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన మహిళలు

వర్ధన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో తలపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహిళా సంఘాల సభ్యులు డీఆర్డీఏ ఆధ్వర్యంలో మంగళవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా బస్సులను ఎంపీడీఓ వెంకటరమణ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. వర్ధన్నపేట బస్సుకు ఏపీఎం వేణు, ఇల్లంద బస్సుకు సీసీ గోలి కొమురయ్య ఇన్‌చార్జ్‌లుగా వ్యవహరించారు. మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా ఒక్కో బస్సుకు ఆశవర్కర్‌ను, కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీసీ రమేశ్,, వీఓఏలు తక్కల్లపెల్లి శోభ, పద్మ, జ్యోతి, కవిత, బిర్రు దయాకర్, అనిత, మంజుల, స్రవంతి, రమ్య, సుజాత, శిరీష, పీఆర్పీలు మహబూబా, కవిత, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : సదస్సుకు మండలం నుంచి మహిళా సంఘాల సభ్యులు తరలివెళ్లగా ఎంపీడీఓ గోవింద్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం ఈశ్వర్, సీసీ కట్టయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు కర్ధూరి హైమ, లక్ష్మి, మమత పాల్గొన్నారు.

నల్లబెల్లి : సదస్సుకు మండలంలోని స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు తరలివెళ్లగా ఎంపీడీఓ జెండా ఊపి బస్సులను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం సునీత, మదర్ తెరిస్సా మండల సమాఖ్య కార్యదర్శి కనుకం అనూష, జయశ్రీ గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు ముత్యాల మౌనిక, కార్యదర్శి కుక్కముడి శారద, భారతమాత గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు గద్దె శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : గ్రామీణ పట్టణ మహిళల ఆర్థిక సామాజిక అభ్యున్నతి కోసం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన మహిళా శక్తి విధాన ఆవిష్కరణ సభకు మండలం నుంచి మహిళలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సికింద్రాబాద్‌కు తరలివెళ్తున్న బస్సును ఎంపీపీ కళావతి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్, ఏపీఎం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రాయపర్తి : మండలంలోని ఏకేతండాకు చెందిన బోడ పీర్యా అనారోగ్యంతో బాధపడుతూ హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన్ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించేలా ఆస్పత్రి యాజమాన్యాన్ని కోరారు. అండగా ఉంటానని పీర్యాకు భరోసా ఇచ్చారు.

గురిజాలలో..

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని గురిజాలకు చెందిన మర్ధ పెద్ద సాంబయ్య ఇటీవల తాటిచెట్టుపై నుంచి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మోకుదెబ్బ రాష్ట్ర స్టీరింగ్ అధ్యక్షుడు అనంతుల రమేశ్‌గౌడ్ మంగళవారం పరామర్శించారు. తొలుత సాంబయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మోకుదెబ్బ నాయకులు గొడిశాల సదానందం, గోపగాని వెంకటేశ్వర్లు, గంజ రాజేశ్వర్‌రావు, మచ్చిక రాజు, మద్దెల సాంబయ్య, మర్ధ గణేశ్, దేవేందర్, రవి తదతరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

నెక్కొండ : మండలంలోని సూరిపల్లికి చెందిన ఎదురబోయిన పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి వివేకానంద యూత్ సభ్యులు మంగళవారం రూ.16500 ఆర్థికసాయం అందజేశారు. తొలుత యూత్ సభ్యుడైన మృతురాలి కుమారుడు మనోహర్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు నరేందర్, రాజు, సంపత్, మహేశ్, వినోద్, రాజశేఖర్, కార్తీక్, సతీశ్, గణేశ్, వంశీ, శ్రవణ్, ప్రకాశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు..

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరంలోని 16వ డివిజన్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన కొమ్ముల మరియమ్మ, రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గోపాల నవీన్‌రాజు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు బండి రాజు, కొమ్ముల కిశోర్, సంకతాల రాజు, దుపాకి దయాకర్, రాజు, కృష్ణ, సూరన్న తదితరులు ఆర్థికసాయం అందజేయడంతోపాటు బియ్యం పంపిణీ చేశారు. మృతుల కుటుంబాలను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఇష్టపడి చదివితే మెరుగైన ఫలితాలు

సంగెం : విద్యార్థులు ఇష్టపడి చదివితే మెరుగైన ఫలితాలు వస్తాయని ఎస్సై నరేశ్ కోరారు. మండలంలోని కస్తూర్బాగాంధీ గురుకుల విద్యాలయ (కేజీబీవీ)లోని 43 మంది 10వ తరగతి విద్యార్థినులకు కాంగ్రెస్ నాయకుడు, సమాజ సేవకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి సమకూర్చిన పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పౌచ్‌లు, పెన్సిల్, స్కేల్ తదితరాలను ఎస్సై నరేశ్ మంగళవారం అందించి మాట్లాడారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రణాళికతో చదివితే 10 జీపీఏ సాధించవచ్చని చెప్పారు. 10 జీపీఏ సాధించే విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా ఫలితాలు సాధించాలి

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి బిందు శ్రావణి కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రిస్ట్ వాచ్, పరీక్ష ప్యాడ్, ఇతర సామగ్రిని ఆమె అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి.రాము, ఉపాధ్యాయులు శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, వెంకటాచలం, నీరజ, జ్యోతి, కొమురయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



సంగెం : విద్యార్థులకు ప్యాడ్‌లు అందిస్తున్న ఎస్సై



గీసుకొండ : కొమ్మాలలో..

పరీక్ష ప్యాడ్ల అందజేత

గీసుకొండ : మండలంలోని కొమ్మాల జెడ్పీ స్కూల్ టెన్త్ విద్యార్థులకు వరంగల్‌కు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ప్రతినిధులు బిందు, శ్రావణి పరీక్ష ప్యాడ్లు అందజేశారు. పరీక్షలు బాగా రాయాలన్నారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కొమురయ్య, జెసింత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



కొలన్‌పల్లి స్కూల్‌లో ప్రార్థన చేయిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

రాయపర్తి : మండలంలోని కొలన్‌పల్లి హైస్కూల్‌లో మంగళవారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రార్థన చేయించి తరగతులు బోధించారు. హెచ్‌ఎంగా శివ రామకృష్ణ, డీఈఓగా అనూష, ఉపాధ్యాయులుగా కల్పన, చరణ్, అరవింద్, వర్ష, హర్ష, రాజేందర్, సౌమ్య, రాకేశ్, బేబీ షాలిని వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, అన్నాదేవి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సన్నూరులోని ప్రాథమిక పాఠశాలలో..

మండలంలోని సన్నూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల్లా వ్యవహరించి ఆకర్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పనికర వెంకన్న, ఉపాధ్యాయులు వెంకటరమణ, రేణుక, ఆరాధన తదితరులు పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

- టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని గంగమ్మ ఆలయ ప్రహరీ నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రూ.5 లక్షలు ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు చేశారని చెప్పారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, నాయకులు కేవీ.సుబ్బారెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, ఈదునూరి సాయికృష్ణ, రావుల మహిపాల్‌రెడ్డి, యాదవ సంఘం ప్రతినిధులు బొమ్మెరబోయిన రమేశ్, బండి ఐలయ్య, దేవనబోయిన వీరస్వామి, తోకల కుమారస్వామి, బండారి ఐలయ్య, బాల్నె ప్రశాంత్ పాల్గొన్నారు.



నెక్కొండ : ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న రంజిత్‌రెడ్డి, తదితరులు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

దుగ్గొండి : మండలంలోని మైసంపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి రూ.3 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఇంద్రదేవ్, నాయకులు లోనె శ్రీనివాస్, మల్లారావు, లింగారావు, కుమారస్వామి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలుగూరి కరుణాకర్ పాల్గొన్నారు.

‘గృహజ్యోతి’తో పేదలకు ప్రయోజనం



చెన్నారావుపేట : బిల్లు అందిస్తున్న గోపాల్‌నాయక్

చెన్నారావుపేట : రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పేరుతో చేపట్టిన 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా పథకంతో పేదలకు ప్రయోజనం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ తెలిపారు. మండలంలోని ఎల్లాయగూడెంలో జీరో బిల్ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేదలు వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల హామీలన్నిటినీ ప్రభుత్వం అమలు చేయనుందని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు జినుకల కనకమల్లు, రమేశ్, సదయ్య, ఇంద్రసేనారెడ్డి, వెంకటేశ్వర్లు, చిప్ప ఈశ్వర్, భిక్షపతి, వెంకన్న, విజేందర్, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి : బిల్లు అందిస్తున్న అధికారులు

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లిలో విద్యుత్ వినియోగదారులకు ఆ శాఖ అధికారులు జీరో బిల్ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకన్న, గౌడ సంఘం అధ్యక్షుడు బొమ్మెర శంకరయ్య, నాయకులు గుర్ర కుమార్, ఉప్పుల శివ, గాజు అజయ్, గంట రాజు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని రాగంపేటలో గృహజ్యోతి పథకాన్ని ఏఈ సంపత్‌తో కలిసి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలగందుల రాజు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మీసం రవీందర్, కాంగ్రెస్ నాయకులు రమేశ్, జానయ్య, రాజు, నర్సయ్య, మల్లయ్య, కుమారస్వామి, ప్రవీణ్ పాల్గొన్నారు.



ఖానాపురం : బిల్లు ఇస్తున్న ఏఈ, నాయకులు



ఖానాపురం : బారులు దీరిన వినియోగదారులు

బారులుదీరిన వినియోగదారుల

గృహజ్యోతి పథకం వర్తించకపోవడంతో పలువురు వినియోగదారులు మండల పరిషత్ కార్యాలయంలో బారులుదీరారు. ఆన్‌లైన్‌లో తప్పుగా నమోదైన, ఇతర కారణాలతో అమలు కాని వినియోగదారులు ఎంపీడీఓ కార్యాలయానికి పోటెత్తారు. సంబంధిత పత్రాలు అందజేసి సవరణలు చేయించుకున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మాక్ పోలింగ్



ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

నర్సంపేట రూరల్ : నర్సంపేటలోని జెడ్పీ సెకండరీ బాయ్స్ స్కూల్‌లో మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ప్రదానోపాధ్యాయులు సారయ్య ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. అనంతరం మాక్ పోలింగ్‌లో ఆరుగురు విద్యార్థులు అభ్యర్థులుగా పోటీలో నిలిచారు. ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా ప్రజ్వల్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా ఎస్కే.తహసీన్, ఏపీఓలుగా స్రవంతి, శ్రీవిజ్ఞ, స్పందన, సల్మాన్, పోలింగ్ ఏజెంట్‌లుగా గౌరిక, మనోజ్, మణికంఠ వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొర్ర సారయ్య మాట్లాడారు. అర్హులందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేశ్, ఉమామహేశ్వర్, రవికుమార్, రమేశ్, బుచ్చిరాములు, భిక్షపతి, రమేశ్, గోపాల్‌రావు, బాల, శైలజ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో బీఆర్‌ఎస్ ఎంపీటీసీల చేరిక

రాయపర్తి : మండలంలోని కొండూరు, కేశవాపురం, మహబూబ్‌నగర్, మైలారం, సన్నూరు గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ ఎంపీటీసీలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు, నాయకులు పెండ్లి మహేందర్‌రెడ్డి, సరికొండ కృష్ణారెడ్డి, ముద్రబోయిన వెంకన్న, గోవర్ధన్‌రెడ్డి, ఎనగందుల మురళి, ఏసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఇల్లందుల భగవాన్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న ఎంపీటీసీలు

నిరంతర శ్రమతోనే లక్ష్యసాధన



విద్యార్థులతో వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

నల్లబెల్లి : నిరంత శ్రమతోనే లక్ష్యసాధన సాధ్యమని మండలంలోని నారక్కపేట ప్రభుత్వ హైస్కూల్ హెచ్‌ఎం ఎల్ సుధాకర్‌రావు స్పష్టం చేశారు. ఆ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికాయుతంగా చదవాలని సూచించారు. ఆందోళనకు గురి కావొద్దని చెప్పారు. తొలుత విద్యార్థులు తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పాఠశాలకు సేవలందిస్తున్న పంచాయతీ కార్యదర్శి రహీం, మధ్యాహ్న భోజన వర్కర్లు, గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లను శాలువాలతో సన్మానించి బహుమతులు అందజేశారు. తదనంతరం విద్యార్థులు సాంస్కృతిక, నృత్యా ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్, రాంమనోహర్, వాల్యా, ఆశా సుల్తానా, జ్యోతి, రాజు, హేమలత తదితరులు పాల్గొన్నారు.

పెళ్లింట విషాదం..

- రెండు రోజుల క్రితం వరుడి అదృశ్యం
- కెనాల్‌లో శవమై లభ్యం

హసన్‌పర్తి/వర్ధన్నపేట : రెండు రోజుల క్రితం అదృశ్యమైన వరుడు శవమై లభించాడు. వర్ధన్నపేట సమీపంలోని ఎస్సారెస్పీ కాల్వలో పోలీసులు.. వరుడి మృతదేహాన్ని గుర్తించారు. దీంతో పెళ్లి జరగాల్సిన ఆ ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి. నగరంలోని గోకుల నగర్‌కు చెందిన భూక్యా కృష్ణ తేజ(29) వివాహం ఈనెల 16న నర్సంపేటకు చెందిన ఓ యువతితో జరగనుంది. బంధువులు, మిత్రులకు పెళ్లి పత్రికల పంపిణీ చేయడం ప్రారంభించారు.

పెళ్లి ఇష్టం లేకనే?

కృష్ణతేజకు పెళ్లి ఇష్టం లేకనే ఎస్సారెస్పీ కాల్వలో దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 10న పెళ్లి పత్రికలు పంచడానికి వెళ్లిన కృష్ణ తేజ తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురై బంధువులు, మిత్రుల ఇళ్లల్లో గాలించారు. ఆచూకీ లభ్యం కాలేదు. పలివేల్పులలోని ఎస్సారెస్పీ కాల్వ కట్టపై ఓ బైక్ పార్క్ చేసి ఉండడం స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై రాజ్‌కుమార్ ఘటనా స్థలికి చేరుకుని బైక్‌ను పరిశీలించారు. అందులో పెళ్లి పత్రికలు లభ్యంకాగా మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.



కృష్ణతేజ (ఫైల్)

మిస్సింగ్ కేసు నమోదు

కృష్ణతేజ తల్లి శకుంతల ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. ప్రమాదవశాత్తు కాల్వలో పడ్డాడా? లేక పెళ్లి ఇష్టం లేక పారిపోయాడా అనే కోణంలో పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తూ విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో మంగళవారం వర్ధన్నపేట మండలంలోని శ్రీరామోజీ కుమ్మరిగూడెం శివారులోని ఎస్సారెస్పీ కాల్వలో కృష్ణతేజ మృతదేహం లభ్యమైంది.

శతాధిక వృద్ధుడికి నివాళి

చెన్నారావుపేట : మండలంలోని బోజెర్వుకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త, శతాధిక వృద్ధుడు నూకల పెద్ద ఓదెలు (103) మృతి చెందగా ఆయన మృతదేహానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

‘ఈజీఎస్’ గ్రామసభలు



దుగ్గొండి : మండలంలోని పొనకల్, మైసంపల్లి, వెంకటాపురం, మందపల్లి గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ గ్రామసభలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడిట్ బృందాలు 2022 మార్చి 1 నుంచి 2023 మార్చి 31 వరకు గ్రామాల్లో జరిగిన పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలను గ్రామసభలో డీఆర్పీ రాజేందర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల, ఏపీఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పేద మహిళల సంక్షేమానికి ప్రాధాన్యం



పర్వతగిరి : మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తహసీల్దార్ వెంకటస్వామి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో 96 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన మంగళవారం పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ లూనావత్ కమల పంతులు, జెడ్పీటీసీ బానోతు సింగ్‌లాల్, ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ శ్రీనివాసులు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు సర్వర్, వైస్ ఎంపీపీ ఎర్రబెలి రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి సస్పెన్షన్

గూడూరు : పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.ఖాసీం, బొద్దుగొండ మాజీ సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు, కోబల్‌తండా ఎంపీటీసీ కవితా భాస్కర్‌లతోపాటు శోభన్‌రెడ్డిలను సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. వారికి పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేశారు.

మహిళల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం



చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

నెక్కొండ : మహిళల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయమని ఆ పార్టీ అనుబంధ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు తాటిపర్తి నాగేంద్రమ్మ తెలిపారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సీకి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాగేంద్రమ్మ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామీణ, పట్టణ ప్రాంతాల మహిళల ఆర్థిక, సామాజిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, కోటి రూపాయల వడ్డీలేని రుణాలు, రూ.500కే వంటగ్యాస్ సౌకర్యం, రూ.5 లక్షల ప్రమాద బీమా వంటి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. తొలుత మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌లో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. మహిళా ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీష, నాయకులు గంధ కవిత, కోమల, బైకాని రజిత, రామారపు కవిత, శైలజ, స్వప్న, స్వాతి, సుభద్ర, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోండి

చెన్నారావుపేట : అర్హులందరూ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీడీఓ గోవిందరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్వీప్ ప్రోగ్రాంలో భాగంగా ఎన్నికలపై యూత్ కోఆర్డినేటర్ జాటోత్ వినోద్‌నాయక్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఎంపీడీఓ గోవిందరావు మాట్లాడారు. 18 ఏళ్ల వయస్సు నిండిన ప్రతీఒక్కరికీ ఓటు హక్కు ఉంటుందని చెప్పారు. ఓటును డబ్బు, మద్యానికి అమ్ముకోవద్దని తెలిపారు. ఓటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సదస్సులో ఏపీఓ అరుణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ గోవిందరావు

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



దుగ్గొండి : రాబోయే పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని సీఐ రాజగోపాల్ కోరారు. మండలంలోని తొగర్రాయి, చాపలబండ, వెంకటాపురం గ్రామాల్లో గ్రామస్తులతో మంగళవారం ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో శాంతభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సై పరమేశ్, పోలీసు సిబ్బంది శ్రీనివాస్, షాబీర్, వీరస్వామి పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

తొర్రూరు రూరల్ : మండలంలోని అమ్మాపురంలో .జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీఓ సిలార్ సాహెబ్ పరిశీలించారు. పనులను వినియోగించుకోవాలని కూలీలను కోరారు. వసతులు కల్పిస్తామని చెప్పారు.

ఇళ్లు, స్థలం కోసం ఉద్యమకారుల వినతి

దుగ్గొండి : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 250 గజాల స్థలం ఇవ్వడంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరుతూ మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు తహసీల్దార్ రవిచంద్రారెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో అనేక కేసుల పాలయ్యామని, ఆర్థికంగా చితికిపోయామని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమకారులు బొనగాని రవీందర్, బందెల సదానందం, కూస సుమన్, బైగాని శ్రీనివాస్, సాంబరాతి రాములు, తొగరు ప్రవీణ్ పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉద్యమకారులు